విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 78 | మంగళవారం, అక్టోబర్ 15, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టండి

ఫోర్త్ సిటీలోనూ భూమి కేటాయిస్తాం.. ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో సీఎం రేవంత్‌రెడ్డి

కంపెనీ విస్తరణకు సహకరిస్తామని హామీ.. మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి కొంగరకలాన్‌లోని ఫ్యాక్టరీ సందర్శన

ప్రొఫెసర్ సాయిబాబాకు కన్నీటి వీడ్కోలు

వేలాది మందితో జవహర్‌నగర్ జన సంద్రం

గన్‌పార్క్‌లో నివాళులకు అనుమతి నిరాకరణ

భౌతికకాయం.. గాంధీ మెడికల్ కాలేజీకి

మేం ఇక్కడే ఉంటాం!

మళ్లీ క్యాట్‌ను ఆశ్రయించిన ఐపీఎస్‌లు

డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులు సవాల్

తెలంగాణలోనే ఉంటామన్న ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, రొనాల్డ్‌రోస్

ఏపీలోనే ఉంటానంటూ సృజన పిటిషన్లు

నేడు విచారణ.. క్యాట్ నిర్ణయంపై ఉత్కంఠ

హైదరాబాద్, అక్టోబరు 14 : ఉమ్మడి రాష్ట్ర విభజన సందర్భంగా చేపట్టిన క్యాడర్ కేటాయింపుల ప్రకారం.. ఏపీ, తెలంగాణకు కేటాయించిన అధికారులు ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ససేమిరా అంటున్నారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అదే రాష్ట్రానికి వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రిలీవింగ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఐఏఎస్ అధికారులు మళ్లీ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్) హైదరాబాద్‌ను ఆశ్రయించారు. తాము ప్రస్తుతం పని చేస్తున్న రాష్ట్రంలోనే ఉంటామని, కేంద్రం ఇచ్చిన అస్పష్ట ఆదేశాల (నాన్ స్పీకింగ్ ఆర్డర్)ను కొట్టేయాలని కోరారు. ఈ మేరకు కాట ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, గుమ్మడి సృజన, రొనాల్డ్‌రోస్.. క్యాట్‌లో వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీరిలో సృజనను తెలంగాణకు కేటాయించగా.. ప్రస్తుతం ఆమె ఏపీలో పనిచేస్తున్నారు. మిగిలిన నలుగురిని ఏపీకి కేటాయించగా.. వారు తెలంగాణలో పనిచేస్తున్నారు. వీరి పిటిషన్లు మంగళవారం లతా బస్వరాజ్ పాట్నే, శాలినీ మిశ్రా బెంచ్ ఎదుట విచారణకు రానున్నాయి. ఉమ్మడి ఏపీ విభజనకు ముందు కొత్తగా ఏర్పడబోయే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విభజనకు 2014లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యూష్ సిన్హా కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇరు రాష్ట్రాలకు అధికారులను కేటాయించింది. అయితే ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. గతంలో తెలంగాణ సీఎసగా పనిచేసిన సోమేశ్‌కుమార్, డీజీపీగా పనిచేసిన

(మిగతా 2వ పేజీలో)

మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5% ఇన్సెంటివ్

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌పై చంద్రబాబు సమీక్ష

అధికారులకు దిశానిర్దేశం

పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన అధికారులు

సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చంద్రబాబు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడుదారులను ఆకర్షించి.... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై మరికొంత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగిలిన మూడు పాలసీలను వచ్చే క్యాబినెట్ ముందుకు తీసుకువచ్చేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. దాదాపు 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం... వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా అధికారులు పాలసీలు రూపొందించి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిపై సిఎం లోతుగా చర్చించి సమీక్ష నిర్వహించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్నారు. ఈ సమీక్షలో అధికారులు

(మిగతా 2వ పేజీలో)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్కువకాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది: కిషన్‌రెడ్డి

పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్న కేంద్రమంత్రి

కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ పాలన లాగే ఉందని విమర్శ

తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆగ్రహం

మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పది అయితే బెదిరింపులు ఎందుకు?: జగన్

ఏపీలో నూతన మద్యం విధానం

నేడు లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు

భారీ ట్వీట్ చేసిన జగన్

స్టార్టప్ ఆంధ్ర... ఇది నినాదం మాత్రమే కాదు.. ఆయుధం కూడా: మంత్రి నారా లోకేశ్

ఢిల్లీలో లీడర్ షిప్ సదస్సులో పాల్గొన్న నారా లోకేశ్

వరదల్లో డ్రోన్లు ఉపయోగించామని వెల్లడి

ముంపు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడ్డాయని వివరణ

ప్రొఫెసర్ సాయిబాబాకు కన్నీటి వీడ్కోలు

వేలాది మందితో జవహర్‌నగర్ జన సంద్రం

గన్‌పార్క్‌లో నివాళులకు అనుమతి నిరాకరణ

భౌతికకాయం.. గాంధీ మెడికల్ కాలేజీకి

హైదరాబాద్ , అక్టోబరు 14 : పౌర హక్కుల ఉద్యమ నేత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు పౌర సమాజం కన్నీటి వీడ్కోలు పలికింది. ప్రజా సంఘాలు, పౌర హక్కుల నేతలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మేధావులు తదితర రంగాల ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి కడసారిగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం 8 గంటలకు నిమ్స్ ఆస్పత్రి నుంచి గన్‌పార్కులోని తెలంగాణ అమరుల స్థూపం వద్దకు తీసుకెళ్లారు. అయితే, భౌతిక కాయాన్ని అక్కడ ఉంచడానికి వీల్లేదంటూ పోలీసులు అభ్యంతరం తెలిపారు. తెలంగాణ పోరాటంలో మమేకమైన వ్యక్తులు మరణించినప్పుడు గన్‌పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించిన సందర్భాలున్నాయని.. అయినా, పోలీసులు సాయిబాబా భౌతిక కాయాన్ని అనుమతించకపోవడం ఏంటని ప్రజాసంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం భౌతిక కాయాన్ని మౌలాలి జవహర్‌నగర్‌లోని సాయిబాబా సోదరుడి నివాసానికి తరలించారు. అక్కడ వేలాది మంది సాయిబాబా భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. మధ్యాహ్నం 3 గంటలకు జవహర్‌నగర్ నుంచి ర్యాలీగా సాయిబాబా భౌతిక కాయాన్ని తీసుకొచ్చి గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు.

నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు: హరీశ్ రావు

నిర్దోషిగా బయటకు వచ్చిన సాయిబాబా స్వేచ్ఛా జీవితాన్ని అనుభవించేలోపే మరణించడం బాధాకర మని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. దశాబ్ద కాలం ఆయన అన్యాయంగా జైలు శిక్ష అనుభవించారని, ఆయన జీవితంలో విలువైన ఆ సమయాన్ని ఎవరూ తిరిగి తీసు కురాలేరని అన్నారు. సాయిబాబాకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ సుప్రీం సీజే చంద్రచూడ్‌కు లేఖ రాశానని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. కోర్టులో కేసు కూడా వేస్తామని ప్రకటించారు. సాయిబాబాది ప్రభుత్వ హత్యేనని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సాయిబాబా మరణానికి కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

పలువురు ప్రముఖుల నివాళి..

సాయిబాబా భౌతిక కాయానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నేత కే. కేశవరావు, కవయిత్రి జయప్రభ, జనశక్తి నేత అమర్, విమలక్క, మానవ హక్కుల నేత జీవన్ కుమార్, సీనియర్ జర్నలిస్టు కే. రాంచంద్రమూర్తితో పాటు పలువురు నేతలు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి నేతలు సాయిబాబా భౌతిక కాయానికి అంజలి ఘటించారు.

స్టార్టప్ ఆంధ్ర... ఇది నినాదం మాత్రమే కాదు... ఆయుధం కూడా: మంత్రి నారా లోకేశ్

ఢిల్లీలో లీడర్ షిప్ సదస్సులో పాల్గొన్న నారా లోకేశ్

వరదల్లో డ్రోన్లు ఉపయోగించామని వెల్లడి

ముంపు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడ్డాయని వివరణ

పరిశ్రమల స్థాపనకు భారత్ లో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో అనువైన వాతావరణాన్ని కల్పించి, ప్రోత్సహకాలు అందజేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మహల్ హోటల్ లో జరిగిన యుఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం లీడర్ షిప్ సమ్మిట్ లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సదస్సుకు ఫోరమ్ చైర్మన్, జేసీ2 వెంచర్స్ వ్యవస్థాపకుడు జాన్ ఛాంబర్స్ అధ్యక్షత వహించారు. ఫైర్ సైడ్ సంభాషణలో ఆపిల్ ఇండియా మేనేజింగ్ డైరక్టర్ విరాట్ భాటియా అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సూటిగా సమాధానాలిచ్చారు. నేడు వేగంగా మారుతున్న అధునాతన సాంకేతిక ప్రక్రియలో స్టార్టప్ ఆంధ్ర అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, పరిపాలన విధానాన్ని సమూలంగా మార్చే ఓ అద్భుతమైన ఆయుధంగా ఉపయోగపడుతోందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంకురాల ద్వారా సాంకేతికతను ఏకీకృతం చేసి వినూత్న మార్గాలు అన్వేషిస్తున్నట్లు చెప్పారు. గత నెలలో ఏపీలో సంభవించిన వరద విపత్తును సమర్థంగా ఎదుర్కోవడంలో అంకుర సంస్థల వినియోగం ఓ నూతన అధ్యాయంగా అభివర్ణించారు. సెప్టెంబర్ మొదటి వారంలో వరద ముంచెత్తినప్పుడు శాఖల మధ్య సమన్వయం, సవాళ్ళను సమర్థంగా ఎదుర్కొనేందుకే అనుసంధాన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. సహాయక చర్యల కోసం తొలిసారిగా తమ ప్రభుత్వం డ్రోన్‌ల వినియోగాన్ని ప్రారంభించిందని లోకేశ్ వివరించారు. విజయవాడలో 40 కిలోల వరకు మోసుకెళ్లగల డ్రోన్‌లను వినియోగించామని, ముంపు ప్రాంతాల్లో సహాయ చర్యలకు ఇవి ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు

మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పది అయితే బెదిరింపులు ఎందుకు?: జగన్

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఏపీ అడ్డాగా మారిపోయిందని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ఇవాళ ఏపీలో మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ నిర్వహించిన నేపథ్యంలో, జగన్ భారీ ట్వీట్ చేశారు. లిక్కర్ మాఫియాకు చంద్రబాబే సూత్రధారి, పాత్రధారి అని ఆరోపించారు. ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, ప్రైవేటు వారికి, మీ వారికి అప్పగించాలన్న నిర్ణయం అవినీతి కోసం మీరు వేసిన స్కెచ్ కాదా? అని ప్రశ్నించారు. మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లో ఎందుకు బెదిరింపులకు దిగారు? అంటూ జగన్ నిలదీశారు. "నీకింత, నాకింత అని కమీషన్లలో వాటాలు వేసుకున్నది నిజం కాదా? ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముకోండి అంటూ సిండికేట్లకు ఓకే చెప్పినట్టే కదా! ఇన్ని అరాచకాలకు పాల్పడిన మీరు... నిర్ణయించిన ధరకే మద్యం విక్రయాలు సాగించడం నిజమేనా? ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. అందుకోసం నాణ్యతను తగ్గించి, మరోవైపు అమ్మకాలు పెంచి, తద్వారా డిస్టిలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారు. ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే అమ్మకాలపై ప్రభుత్వ నియంత్రణ ఉంఉటంది. మద్యం నియంత్రణ అనే ప్రాథమిక బాధ్యత దిశగా ప్రభుత్వాలు కాస్తయినా పనిచేసినట్టు ఉంటుంది. పక్కా లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు తప్ప, రాష్ట్రానికి తండ్రిస్థానంలో ఉన్న ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడంలేదు? గతంలో లాభాపేక్ష లేనందున బెల్టు షాపులు, పర్మిట్ రూమ్స్ రద్దయ్యాయి. కానీ ఇప్పుడా పద్ధతి ఎత్తివేసి దుకాణాల సంఖ్యను పెంచేసి, మొత్తం మీవాళ్లకు అప్పగించేశారు. వీళ్లు ఏర్పాటు చేసే పర్మిట్ రూములు, బెల్టు షాపులకు లెక్కే లేదు. లక్ష్యుల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పే మీరు, ఇప్పుడు మీ స్వార్థం కారణంగా ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పనిచేసే 15 వేల మందిని రోడ్డున పడేశారు. చంద్రబాబు గారూ... మీ అక్రమార్జన కోసం, మీ వాళ్లకు అవినీతి డబ్బును సంపాదించడం కోసం మీరు తీసుకువస్తున్న మద్యం విధానం ప్రమాదకరం. అవినీతి ధ్యేయంగా అమలు చేస్తున్న ఈ లిక్కర్ పాలసీతో రాష్ట్రం మరింత వెనక్కి వెళుతుంది. మీ చర్యలను సరిదిద్దుకోకపోతే ప్రజల తరపున ఉద్యమిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్కువకాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది: కిషన్‌రెడ్డి

పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్న కేంద్రమంత్రి

కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ పాలన లాగే ఉందని విమర్శ

తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆగ్రహం

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్నదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి బీజేపీ ఉద్యమ బాట పడుతుందన్నారు. హైదరాబాద్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడిన తర్వాత పది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం చాలా వెనుకబడిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ లాగే ఉందని ఆరోపించారు. పేదలకు ఇళ్లు కట్టకుండా ఇళ్లు కూలుస్తున్న ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో భారీ మొత్తాన్ని కేటాయించిందని, కానీ ఇంత వరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో ప్రజలు బీజేపీకి ఓటేశారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకారం లేకుండా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత జమ్ము కశ్మీర్‌లో బీజేపీకి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రతి పదేళ్లకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 2014లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత మళ్లీ ఇప్పుడు 2024లో చేస్తున్నామన్నారు.

మేం ఇక్కడే ఉంటాం!

అంజనీకుమార్ సహా 15 మంది అధికారులు అప్పట్లో క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్ సదరు అధికారులకు అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వడంతో అప్పటి నుంచి వారు కేంద్ర కేటాయింపులకు విరుద్ధంగా తెలంగాణ, ఏపీలో కొనసాగుతున్నారు.

కేంద్రం నిర్ణయమే అంతిమం..!

క్యాట్ ఉత్తర్వులపై డీవోపీటీ (కేంద్రం) హైకోర్టును ఆశ్రయించగా.. అప్పటి చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తెలంగాణ సీఎసగా ఉన్న సోమేశ్‌కుమార్ కేసును మొదటి కేసు గా తీసుకుని తీర్పు ఇచ్చారు. సోమేశ్‌కుమార్ ఏపీకి వెళ్లాలని, కేంద్రం నిర్ణయమే అంతి మమని తీర్పులో స్పష్టం చేశారు. ఆ తర్వాత మిగతా కేసుల్లో.. కేసుల వారీగా ప్రత్యేక అంశాలు, సమస్యలు ఇమిడి ఉన్నాయని అధికారులు పేర్కొనడంతో అవన్నీ జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి ?నేతృత్వంలోని డివిజన్ బెంచ్‌కు బదిలీ అయ్యాయి. వాటిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి ద్విసభ్య ధర్మాసనం.. అధికారులు తమ సమస్యలను వివరిస్తూ కేంద్రానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. కేసుల వారీగా వాటిని పరిశీలించి కేంద్రం నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ పిటిషన్‌లను ముగించింది. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో అధికారులు.. తమ కేసులను పరిశీలించాలని, తాము ఇక్కడే ఉంటామని పేర్కొంటూ కేంద్రానికి వినతిపత్రాలు అందజేశారు. అయితే వారి విజ్ఞప్తులను కొట్టేస్తూ కేంద్రం తాజాగా ఈ నెల 9న ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడి అధికారులు అక్కడికే వెళ్లిపోవాలని, తొలుత కేటాయించిన రాష్ట్రాల్లోనే ఈ నెల 16న రిపోర్ట్ చేయాలని స్పష్టం చేసింది.

మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టండి

హైదరాబాద్, అక్టోబరు 14 : తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కరలేదన్నారు. సోమవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ (ఎఫ్ఐటీ) కంపెనీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అన్ని విధాలుగా సహకరిస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. కంపెనీ విస్తరణలో భాగంగా తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా యాంగ్ లియూను ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలన్నారు. ఫాక్స్‌కాన్ అదనపు పెట్టుబడులకు సిద్ధమైతే ఫోర్త్‌సిటీలోనూ భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొన్ని కార్యాచరణ సమస్యలను ఫాక్స్‌కాన్ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకురాగా.. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులను రేవంత్ ఆదేశించారు. పక్కనే ఉన్న 66 ఎకరాల స్థలాన్ని కూడా తమకు కేటాయించాలని ఫాక్స్‌కాన్ ప్రతినిధులు కోరగా.. అసవరమైతే ఫోర్త్ సిటీలో మరింత ఎక్కువ స్థలం కేటాయిస్తామన్నారు. ముఖ్యమంత్రి వెంట ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంవో కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5% ఇన్సెంటివ్

ఆయా పాలసీలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రతిపాదించనట్లు తెలిపారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ విధానాలను రూపొందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెన్టివ్ లు దక్కుతాయని...ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. త్వరితగతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయని....ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను, విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేసి.....నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒక కుటుంబం...ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ ఎంఈ పాలసీ ఉండాలని.. అది కూటమి ప్రభుత్వ విధానమని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

'మీ మీద మాకు నమ్మకం లేదు'.. కెనడా ప్రధానిపై భారత్ ఆగ్రహం

ఢిల్లీ : ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్ –కెనడా మధ్య దౌత్య పరమైన వివాదం రాజుకుంది. కెనడా దౌత్యవేత్తకు భారత్ సమన్లు జారీ చేసిం ది. విదేశాంగ మంత్రిత్వ కార్యాలయానికి కెనడా అధికారి స్టీవర్ట్ వీలర్ సమన్లను అం దుకున్నారు. నిజ్జర్ హత్య కేసులో భారత హై కమిషన్ సహా, పలువురు దౌత్య వేత్తలను అనుమానితుల జాబితాలో చేర్చింది కెనడా. అంతేకాదు వారిని విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిర్ణయాన్ని ఖండించింది భారత్. కెనడా వాదన అసమంజసమని కొట్టిపారేసింది. ట్రూడో సర్కార్ రాజకీయ ఎజెండాలో భాగమేనంటూ ఫైరయ్యింది. ట్రూడోకు భారత్ పట్ల విద్వేష భావం ఉందని భారత్ తన ప్రకటనలో తెలిపింది. భారత్‌కు వ్యతిరేకంగా తీవ్రవాద,వేర్పాటువాద ఎజెండాలతో సంబంధం ఉన్న వ్యక్తులను ట్రూడో తన కేబినెట్‌లో చేర్చుకున్నారని విమర్శించింది.

కన్నాపురం లో నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , అక్టోబర్ 14, ఏలూరు జిల్లా , కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ అనే కార్యక్రమం లో భాగంగా సోమవారం కన్నాపురం లో అభివృద్ధి కార్యక్రమాలకు పోలవరం శాసన సభ్యులు చిర్రి.బాలరాజు , ఏపీ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం.శ్రీనివాస్,గారి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు మరియు నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి రిబ్బన్ కటింగ్ జరిగింది, ఈ కార్యక్రమానికి గొడవర్తి. విద్యాసాగర్, జి.రవికుమార్ , ఎంపీపీ గంజమల. రామారావు ,సర్పంచ్ ఉప్పల.పద్మావతి , ఎంపిటిసిలు షేక్.బాజీ, కాగితాల. గణపతి , ఎమ్మా ర్వో , ఎంపీడీవో , ఎస్సై వి.చంద్రశేఖర్ , పంచాయతీ సెక్రటరీ రవికుమార్, పంచా యతీ సిబ్బంది, మండల స్థాయి ,గ్రామస్థాయి , ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం ,జనసేన, బిజెపి %చీణూ% కూటమి , నాయకులు , వైయస్సార్సీపి, నాయకులు , పెద్దలు, ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి టౌన్ నందు అన్న వితరణ కార్యక్రమం కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లె టౌన్ సమీపంలోని సోమవారం తుఫాను కారణంగా కుల వృత్తులు చేసుకునే వాళ్ళు, రెక్కడితేగాని గాని డొక్కాడని వాళ్ళు , కూలి పని చేసుకునేవాళ్లు ఇంటి దగ్గరే ఉన్న 35 కుటుంబాల నిరు పేదలకు సిపిఐ ఆధ్వర్యంలో అన్నం కూరలు పొట్లాల రూపంలో భద్రపరిచి వారి ఇంటి వద్దకే వెళ్లి ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కే ఓబులేసు శాఖ కార్యదర్శి టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

అన్న క్యాంటీన్ ప్రారంభించిన మడకశిర ఎం ఎల్ ఏ, ఎం ఎస్ రాజు మాజీ ఎం ఎల్ సి గుండుమల తిప్పేస్వామి

మడకశిర రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14, మడకశిర అన్న క్యాంటిన్ లో కేవలం రూ. 5రూపాయలుకే ఉదయం టిఫిన్– మధ్యాహ్నం భోజనం– సాయంత్రం డిన్నర్ ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో రాష్ట్రంలో కేవలం 5 రూపాయలకే పేదవాడి కడుపు నింపడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు,కూటమి సర్కార్ ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్ ను ప్రారంభించినమడకశిర ఎం ఎల్ ఏ, ఎం ఎస్ రాజు మరియు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి గారి చేతుల మీదుగా ఈరోజు అన్న క్యాంటిన్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మడకశిర మండలాల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మెన్ లు, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీ లు సర్పంచ్ లు, ప్రస్తుత ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు, యూనిట్ ఇన్చార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, ఐటీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి మండిపల్లి

ప్రజా సంక్షేమం, అభివృద్ధి మా ప్రభుత్వానికి రెండు కళ్ళు

జోరున వర్షం పడుతున్న తడుస్తూ మూడు మండలాల గ్రామాలు తిరిగిన మంత్రి

సంక్షోభంలోనూ సంక్షేమాన్నిస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వం

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14 కూటమి ప్రభుత్వంలో జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 14 నుండి 20 వరకు పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలల్లో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండలంలో రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది మండలంలోని పందిళ్ళ పల్లె గ్రామంలో సిసి రోడ్డు, ఎగువ వడ్డేపల్లి నందు సిసి రోడ్డు, దేవలంపల్లి నందు సిసి రోడ్డు,లక్కడిపల్లె టౌన్ లో సిసి రోడ్డు మొదలగు పనులన్నీ వేదమంత్రాలతో, భూమి పూజ చేసి,ప్రారంభించారు వచ్చే సంక్రాంతి నాటికల్లా ఈ రోడ్లన్నీ, పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చాడు గ్రామాల్లో ఇప్పటికే 89 బోర్లు వేసాం, ఏ ఊర్లో అయితే నీటి ఎద్దడి ఉందో, అలాంటి పల్లెలను గుర్తించి, ఇంకా 150 బోర్లు వేయాలని నిర్ణయించాం, తొందర్లోనే ఆ కార్యక్ర మాలు కూడా చేపడతామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో, మండల యువ నాయకుడుయనమల మదన్మోహన్, మాజీ జెడ్పిటిసి రెడ్డి యాదవ్, మాజీ ఏఐసీసీ చైర్మన్, చంద్రశేఖర్ రెడ్డి, ముమ్మిరెడ్డి బాబు రెడ్డి, మండ్ల రామాంజనేయులు,నవీన్ రెడ్డి,కావలి ఆంజనేయులు, ఆదిమూలం చంద్ర, వెంకటేష్ గురు స్వామి, యనమల విశ్వనాథ్, గంటా వెంకట కృష్ణ, కట్టమీద ఆంజనేయులు,, టిడిపి కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు, గ్రామ ప్రజలు,

ప్రజలకు మెరుగైన పాలన అందించడమే....లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది:మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్ 14.

నందివాడ మండలంలో పల్లె పండుగలో పాల్గొన్న కూటమినేతలు....రూ.1.40 కోట్ల నిధులతో చేయనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే రావి.... ప్రజలకు మెరుగైన పాలన అందించి.... వారికి మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మండలంలో జరిగిన పల్లె పండగ కార్యక్రమంలో కూటమినేతలు.... అధికారులతో కలిసి రావి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.30.25లక్షల నిధులతో నందివాడలో గ్రామంలో.....రూ.40లక్షలతో తుమ్మలపల్లిలో... ...రూ.45.01 లక్షల నిధులతో లక్ష్మీ నరసింహ పురంగ్రామంలో.....రూ.25 లక్షల నిధులతో కుదరవల్లి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ (నాని) భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో గ్రామాల్లో నాలుగున్నర వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో..... గ్రామాల్లో ఎంత అభివృద్ధి జరిగింది.... పంచాయతీ వ్యవస్థ ఎంత నిర్వీర్యం అయ్యిందో ప్రజలందరికీ తెలుసన్నారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ బి.జె.పి కన్వీనర్ దావులూరు సురేంద్రబాబు,టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చాట్రగడ్డ రవి,యలమంచిలి సతీష్,ఎంపీపీ పెయ్యల అదాం, ఎండిఓ మల్లీశ్వరి,తాసిల్దార్ రఘురాం రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ రవికుమార్,ఏఈ

సూరిబాబు, నందివాడ గ్రామ టిడిపి నాయకులు నంబూరి రాకేష్, కొల్లి సుధాకర్, రావూరి ఏడుకొండలు, రాయపాటి రమేష్, వీర్ల శివ, నెరుసు నాగరాజు.....తుమ్మలపల్లి గ్రామ టిడిపి నాయకులు సర్పంచ్ సింగాల రాధాకృష్ణ,ఎరికపాటి రత్నప్రసాద్,సాదం సాంబయ్య, చినబాబు,గద్దె సురేష్ లక్ష్మీ నరసింహపురం టిడిపి నాయకులు సింగవరపు బాబురావు,సుంకర శ్రీను, పి.లక్ష్మీ ప్రసాద్,మాధవ,సింహాద్రి,నాగరాజు, శ్రీనివాసు,...పెద్దిరాజు, వినయ్, దాలయ్య, కుదరవల్లి గ్రామ టిడిపి నాయకులు మసిముకు వేణుగోపాల్, గుజ్జుల మోజేష్, ఆండాలయ్య, మావులూరి జాను, గంగుల సత్తిబాబు, కలగంటి కమలాకర్ పలువురు కూటమి పాల్గొన్నారు.

పామిడి లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని కోరిన జనసైనికులు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 14 (పామిడి)

పామిడి పట్టణంలో గత కొంతకాలం నుంచి ఆధార్ కేంద్రం లు లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లి ఆధార్ లలో ఉన్న అడ్రస్ మార్చడం, మొబైల్ లింకు, కొత్త ఆధార్ కార్డు, వంటి వివిధ సమస్యలపై ఆధార్ అప్డే చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లి అప్డేట్ చేపించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అందుచేత పామిడి పట్టణానికి కనీసం రెండు ఆధార్ కేంద్రం లు అయినా నియమించాలని స్థానిక పామిడి తహసీల్దార్ అధికారి ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు, జనసేన ప్రధాన కార్యదర్శి షేక్షవలి, సూర్యనారాయణ,నక్కల రామాంజనేయులు, నల్లబోతుల వీర ప్రతాప్, సురేష్, రాజు, రామ్ నరేష్, ఆర్ సతీష్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15న మండల పరిషత్ సమావేశం ఎంపీడీవో వి వసంతరావు నాయక్.

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15 పుల్లలచెరువు.

ఈనెల 15వ తేది ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పుల్లలచెరువు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో వి వసంతరావు నాయక్ తెలిపారు ఈ సమావేశానికి ఎంపీపీ కందుల వెంకటయ్య అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు.ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదిక ల తో హాజరుకావాలని ఆయన కోరారు.

గ్రామాలలో "పల్లె పండుగ" కార్యక్రమం చేపట్టిన పామిడి టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14 (పామిడి రూరల్)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, గుంతకల్లు నియోజకవర్గం,శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండల పరధి లో ఉన్నటువంటి నీలూరు గ్రామ పంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్రమం,ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెలో అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 4300 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ప్రతి పల్లెటూరులు బాగుపడాలని ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం, జరిగిందని కాబట్టి ప్రతి ఒక్కరు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాలను అభివృద్ధి, పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ, మురళీధర్,హేమ్లా నాయక్, తిరుపాల్ నాయక్, పంచాయతీ సెక్రటరీ శామీర్, పామిడి మండల కన్వినర్ ముసలి రెడ్డి, టీడీపీ స్థానిక నాయకులు ఆర్ ఆర్ రమేష్, పార్లమెంట్ కార్యదర్శి రాజేష్ నాయక్, తిరుపాలు, గోపాల్ రెడ్డి, సుధాకర్,దేవేంద్ర రెడ్డి, అసిత్తు, ఓబులేసు, నారాయణ, రాఘవ, హరీష్, ఓంకార్ రెడ్డి, డేవిడ్, వెంకటేష్, రంజిత్, శ్రీరాములు, మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.

మాజీ క్యాబినెట్ రైల్వే మంత్రి సురేష్ ప్రభు తో డా" కాకాని తరుణ్ భేటీ

14-10-2024: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఏ.పీ ఛాంబర్స్ టూరిజం ప్యానెల్ తరపున డాక్టర్ తరుణ్ కాకాణి- మాజీ క్యాబినెట్ (రైల్వే) మంత్రి మరియు ఏ.పీ నుండి రాజ్యసభ సభ్యులు శ్రీ సురేష్ ప్రభు గారితో పరస్పరం సంభాషించి తదనంతరం ఆయన్ని సత్కరించారు. శ్రీ రమేష్ నాయుడు - బిజెపి ఎపి రాష్ట్ర కార్యదర్శి, ఇతర ఛాంబర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.అమేయా ప్రభు, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు మాజీ కేంద్ర మంత్రి సురేష్ గారి తనయులు తో ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ టూరిజం కన్వీనర్ డాక్టర్ తరుణ్ కాకాని. రాష్ట్ర పురోగతి కోసం రోడ్మాప్ తయారుచెయ్యటం జరిగింది.ఈ సమావేశం లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ మధ్య ఒప్పందం కుదిరింది. భారత దేశం లో టూరిజం రంగం జీడీపీ లో మరియు సస్టైనబుల్ ఎంప్లాయిమెంట్ లో ముందు వరసలో ఉంది అని, ఏపీ లో టూరిజం ని ఇండస్ట్రీ గా ప్రకటించారని, భారత దేశం లో కూడా ఇన్క్రెడిబుల్ ఇండియా తో ఇంబౌండ్ టూరిజం పెంచాలని తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, స్కిల్ గ్యాప్ ని అడ్రస్ చెయ్యాలని కోరారు. ఈ సమావేశం లో ఏపీ చాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర రావు, సెక్రటరీ రాజశేఖర్ బహుదొడ్డ , బీజేపీ ఏపీ స్టేట్ స్క్రిటరీ రమేష్ నాయుడు , విజయవాడ ప్రముఖ వ్యాపార వేతలు పాల్గొన్నారు.

కనకదుర్గఅమ్మవారి గ్రామోత్సవం

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లాప్రతినిధి) పంగిడిగూడెం, అక్టోబర్ 14:

ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెంలో శ్రీకృష్ణుడి ఆలయం వద్ద నెలకొల్పిన.శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు గత మూడు సంవత్సరాలుగా కృష్ణుడి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దసరా సంబరాలు అంబరాన్ని అంటేల నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం అమ్మవారి నెలకొల్పే దసరా తొమ్మిది రోజులు విశేష పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని పంగిడిగూడెం లోఘనంగా ఊరేగింపు నిర్వహించారు గ్రామంలో వీధి వీధి తిరుగుతూ అమ్మవారు భక్తులను కటాక్షించారు గ్రామంలోకి వచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని హారతులు సమర్పించి ప్రసాదాలను స్వీకరించారు అలాగే అమ్మవారి ఆలయం వద్ద లడ్డు ప్రసాదమును వేలంపాట నిర్వహించగా పెరుగుగూడెం గ్రామానికి చెందిన యలమర్తి బాలకృష్ణ 6000 రూపాయలకు లడ్డు ప్రసాదమును వేలం పాటలో దక్కించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణను అభినందించి స్వామి వారి లడ్డూను అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు గుంటూరు శ్రీను ఈ లడ్డు దాత ద్వారకాతిరుమల స్వీట్ షాప్ రాజా అని అందజేశారని తెలిపారు. అమ్మవారి ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పల్లె పండగ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ తంగేళ్ల ఉదయ,ఎమ్మెల్యే నెహ్రూ

గోకవరం. జన సముద్రం న్యూస్ అక్టోబర్. 14

పల్లె పండగ కార్యక్రమం కామరాజుపేట గ్రామ సర్పంచ్ ఆడపా వెంకట్రావు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ అడపా భరత్ కుమార్, ఆధ్వర్యంలో ఆరు సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేశారు.తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో 70 లక్షల రూపాయలతో ఆరు సీసీ రోడ్లును,కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కామరాజుపేట గ్రామ జనసేన పార్టీ నాయకులు గుల్లంపూడి ఆనంద్,వరద బాధితులకు సహాయర్థంగా గ్రామ ప్రజలు అందించిన 48 వేల రూపాయలు డిడి ను, గ్రామ సర్పంచ్ అడపా వెంకట్రావు,గ్రామ నాయకులు అడపా భరత్ కుమార్, ఆధ్వర్యంలో కాకినాడ పార్లమెంట్ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు, 48 వేల రూపాయల చెక్కును, అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపీటీసీ అడపా సుహాసిని, మండల అధికారులు, పంచాయతీ అధికారులు,కూటమి నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న, ఎంపీపీ మద్ది రేవుల సుదర్శన్ రెడ్డి

రాయచోటీ నియోజకవర్గం లో అన్ని మండలాల కన్నా వెనుకబడిన మండలం లక్కిరెడ్డిపల్లె

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్, అక్టోబర్ 14

మండల కేంద్రమైన లక్కిరెడ్డి పల్లెలో సోమవారం సభా భవనం నందు సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశం ఎంపీపీ, సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలకన్నా వెనుకబడిన మండలం లక్కిరెడ్డిపల్లి అని మండలానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధిలోపాలుపంచుకోవాలని,మీ పాలన, అందరికీ ఆమోదయోగ్యం కావాలని, మీ మార్క్ కనిపించాలని మంత్రి ని విన్నవించుకున్నాడు మంత్రిగారు కూడా సానుకూలంగా స్పందించి కచ్చితంగా ఆ అభివృద్ధి పనులను చెస్తామని తెలియజేశాడు ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారుల పైన సుదర్శన్ రెడ్డి రివ్యూ నిర్వహించి ఇప్పటివరకు ఎంత డబ్బులు వచ్చాయి, ఎంత ఖర్చు చేశారు, ప్రతి శాఖల పైన,, సర్పంచులకు, ఎంపీటీసీలకు అభ్యంతరాలు ఉంటే తెలియజేయమన్నాడు, గౌరవ సభ్యులు కూడా, అన్ని శాఖల అధికారులు, ప్రశ్నించడం జరిగినది, ఏ ఏ ఊర్లలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు అధికారులందరూ కూడా మంత్రిగారి సమక్షంలో కచ్చితంగా మేము చేస్తాం అని



తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి శాలువా కప్పి గజమాలవేసి గౌరవంగా సత్కరించడం జరిగినది

అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలి

ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా పనిచేయాలి

మండలనీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

దీపావళికి పేదలకు మూడు సిలిండర్లు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14:- అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... లక్కిరెడ్డిపల్లి మండలం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనకబడి ఉందని ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతిని ప్రతి ఒక్కరూ సమన్వయంతో రాజకీయాలకతీతంగా పని చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికీ ఇక్కడ మౌలిక వసతులు సరిగా లేవని త్వరలో ప్రతి కార్యాలయానికి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలోనిరాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో అధిక వర్షాభావ పరిస్థితులు ఉండడంతో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నివారించేందుకు నూతన బోర్లు వేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారుఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇకనుంచి కొత్తగా మంజూరయ్యే ఇళ్లకు ప్రభుత్వం 4000 రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్కీం గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు మంత్రివర్యులు సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గతంలో ఎవరు చేయని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కల్లులా భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో 14.5 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. నేడు వర్షం వస్తున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 10 కోట్ల రూపాయల సిమెంటు రోడ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పెన్షన్లకు సంబంధించి 2000 నుంచి మూడువేల రూపాయ

లకు పెన్షన్ పెంచేందుకు సంవత్సరానికి ?250 పెన్షన్ పెంచుతూ ఐదు సంవత్సరాల కాలం పట్టిందని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకేసారి నాలుగు వేల రూపాయల పెన్షన్ పెంచి అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు చూడడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు.గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో నేడు ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 100 అన్నా క్యాంటీన్ లు,రెండో విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు.దీంతో దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా అన్న క్యాంటీన్లలో రూ.5కే భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సుస్థిరమైన పాలన అందించేందుకు సహకరించాలన్నారు. రాబోయే దీపావళికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రివర్యులు అమరావతి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాన్ని రతనాలసీమగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు మా ప్రభుత్వం లో ఎవరికైనా ఎలాంటి కక్ష సాధింపు చర్యలు ఉండవని మీరు కావాలనుకుంటే నియోజకవర్గంలో ప్రతి పోలీస్ స్టేషన్ దగ్గర కు వెళ్లి అక్కడ ఎఫ్ఐఆర్లు చూసుకోవచ్చని తెలియజేశారు ఎమ్మార్వో గారిని ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మ మీ చేతులు జోడించి తెలియజేస్తున్నాను వచ్చినటువంటి అర్జీలను పార్టీలకు అతీతంగా పరిష్కరించాలని ప్రతి వ్యవస్థకు, ఉంటుందని మీ వ్యవస్థకు ప్రత్యామ్నయం లేదని అందువలన దయవుంచిఆ సమస్యలు పరిష్కరించాలని సూచించాడు, మీరు చేయని పక్షంలో వాళ్లందరూ నా దగ్గరికి వస్తున్నారని తెలియజేశాడు తండ్రులు, తాతలు ముత్తాతలు సంపాదించినటువంటి ఆస్తి ఎవరు కోల్పోయిన బాధగా ఉంటుందని తెలియజేశారు అన్ని శాఖల అధికారుల పైన రివ్యూ నిర్వహించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నాడు, వైసిపి, సర్పంచులు, ఎంపీటీసీలుఅడిగిన ప్రతిఅభివృద్ధి కార్యక్రమాలకుమంత్రి ఓపికగా, అధికారుల చేత, చెప్పించడమే కాకుండా, ఆయన కూడా, నేను కచ్చితంగా ప్రజాపక్షపాతిలని, ప్రజలసమస్యలనుతీరుస్తానని హామీ ఇచ్చాడు ఈ కార్యక్రమం ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగినది , ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో రెడ్డయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యం తో పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య.

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:అక్టోబర్ 14: పట్టణంలోని బోయ వాడకు చెందిన దూసముడి చిన్న రాజయ్య (69)అనే వృద్ధుడు అనారోగ్యంతో పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సతీష్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలి పారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడన్నారు . ఆపరేషన్ చేపించు కొని మందులు వాడుతున్నాడ న్నారు. ఒకవైపు అనారోగ్యంతో బాధపడు తున్న క్రమంలో తన భార్య వయస్సు పైబడి ముసలితనంలో పదే పదే చెప్పిందే చెప్పడం, చేసిన పనే చేయడంతో చాలా ఇబ్బంది పడుతూ రెండు రకాల సమస్యలు మనసులో పెట్టుకొని బాధపడుతూ మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడన్నారు. మృతుని కొడుకు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వెల్దుర్తి మండలంలో జరిగిన పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 14.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా సోమవారం రోజు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో కూడా సిసి రోడ్ల శంకుస్థాపన, మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి తో పాటుగా, వెల్దుర్తి మండల, మరియు మండాది గ్రామ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 14,

ఏలూరు జిల్లా,, కొయ్యలగూడెం మండలంలోని గంగన్నగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న తమకు అందిన ముందస్తు సమాచారంతో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని మూడు మోటార్ సైకిల్ 52 పేక ముక్కలు 3670 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ వి చంద్రశేఖర్ తెలిపారు వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపైన అప్రమత్తంగా ఉండండి

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14 లక్కిరెడ్డి పల్లి మండలంలోని సభా భవనంలో నిర్వహించినటువంటి సర్వసభ్య సమావేశనికి రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని 15,16 తేదీలలో కురిసే వర్షం వలన ప్రజలకి ఇవ్వాల్సినటువంటి సూచనలు, ప్రతి ఒక్క అధికారి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కి వెళ్లి చర్యలు చేపట్టాలని తెలియజేశాడు పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాలని కూడా తెలియజేశాడు అధికారులు సమిష్టిగా నువ్వు చేయాలని కోరాడు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూడా పాలు పంచుకోవాలని తెలియజేసాడు

డిండి ఐటిఐలో ఆరవ వాక్ ఇన్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు అవకాశం

జనసముద్రం అక్టోబర్ 14 : డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ(ఏటిసి)లోని వివిధ కొత్త అడ్వాన్సుడ్ కోర్సులైనటువంటి మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్),ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, సిఎన్సి మెషినింగ్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కొత్త అడ్వాన్స్డ్ ట్రేడ్ల యందు సీట్ల భర్తీ కొరకు అభ్యర్థులకు ఆరవ వాక్ ఇన్ అడ్మిషన్ కు అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు 10 వ తరగతి ఉత్తీర్ణులై,14 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు 31-10-2024 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు మరియు ఇంతకు ముందు వివిధ పేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 31-10-2024 రోజున డిండి ఐటిఐలో నిర్వహించు ఆరవ వాక్ ఇన్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.అడ్మిషన్ ప్రక్రియ మొత్తం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము మెరిట్ ప్రకారం నిర్వహించబడునని డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు.

18,19 తేదీ లలో పల్లె పండుగ. ఎంపిడివో వసంతరావు నాయక్.

జన సముద్రం న్యూస్ ,అక్టోబర్ 14 పుల్లల చెరువు

ఈ నెల 18,19 తేదీలలో మండలంలో ని 19 పంచాయతీలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు జరుగుతాయని ఎంపిడివో వి.వసంతరావు నాయక్ తెలిపారు.మండలంలోని అన్ని పంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పదకం ద్వారా సిసి రోడ్లు, డ్రైనేజీలకు 3 కోట్ల నిధులు విడుదలయ్యాయని ఆయన తెలిపారు.అందరు పంచాయతీ అధికారులు మీకు తెలిపిన షెడ్యూల్ ప్రకారం ఉపాధిహామీ ద్వారా మంజూరు అయిన పనుల కు గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పనుల గ్రౌండింగ్ చేయుటకు గ్రామ పంచాయతీల పరిధిలోని అందరు ప్రజా ప్రతినిధులకు,గ్రామ నాయకులకు,ప్రజలకు టాం, టాం ద్వారా ప్రజలకు తెలియజేసి,అందరూ హాజరయ్యేలా చూడాలని,ఈ కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు.మండల పీఆర్ సహాయ ఇంజినీర్,ఇంజినీర్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చి పనుల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని,ఎమ్మెల్యే,లేదా ఇంచార్జి సూచల మేరకు శిలాఫలకాలు ఏర్పాటు చేసిఉప పనులు ప్రారంభించాలన్నారు.ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రౌండింగ్ చేయుటకు ఉపాధిహామీ సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ,ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డు ను అందరికి కనిపించే ప్రదేశం లో ఏర్పాటు చేయాలని ఏపీవో ను ఆదేశించారు.

మార్గని వారి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,14

రాయచోటి పట్టణంవెంకటాపురం మాసాపేట, కడప రోడ్డు సోమవారం మధ్యాహ్నం రాయచోటి పట్టణం కడపరోడ్డు మాసాపేట వెంకటాపురం లో మార్గని శ్రీనివాసులు గారి నూతన గృహప్రవేశ వేడుకల్లో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు

ప్రమాద హెచ్చరికలు జారీచేసిన దొనకొండ తాహసిల్దార్

దొనకొండ అక్టోబర్ 14 జన సముద్రం: మండలంలోని

ఏపీ విపత్తుల శాఖ సమాచారం మేరకు భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటూ మండలంలోని పాడుబడ్డ బిల్డింగులు మరియు మట్టి మిద్దెలు లో ఉన్నవారు సురక్షితమైన ప్రదేశం కి వెళ్లాలంటూ ఏదైనా సమస్య వస్తే తక్షణమే టోల్ ఫ్రీ ధర పరిస్థితిని తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ఇందులో భాగంగా ప్రతి రెవెన్యూ విలేజ్లలో ఆయా సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు దొనకొండ మండల తాహసిల్దార్ బి రమాదేవి తెలిపారు త్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నుంచి వచ్చిన ఆదేశాలను వివరించి వాటి అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డిసైడ్ నిర్దేశం చేశారు భారీ వర్షాల దృష్ట్యా మరో నాలుగు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాల మేరకు స్పష్టం చేశారు తీర ప్రాంత మండలాల అధికారులు పరిస్థితిని నిశ్చితంగా గమనిస్తూ ఉండాలని ఆమె అన్నారు అంతేకాకుండా గర్భిణీలు బాలింతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు చిన్నారులు వికలాంగులు వృద్ధులు బాలింతలు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు తక్షణమే తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు పునరావసం శిబిరాలకు తరలించాలని స్పష్టం చేశారు అవసరమే మందులను కూడా అందించాలని అధికారులకు తెలియజేస్తూ వాగులు వంకలు నీరు ప్రవహిస్తున్నటువంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యాసంస్థలకు సెలవు ఇవ్వడంతో విద్యార్థిని విద్యార్థులను పిల్లలను వాగులకు వంకలకు చెరువులకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడేలా చూసుకోవాలని తెలియజేశారు పరిస్థితిని ఎప్పటికప్పుడు సత్వరమే సరిచేసేలా సన్నదమై హెచ్చరికల బోర్డులు గుండ్లకమ్మ వాగు కు ఏర్పాటు చేసినట్లు అక్కడ గస్తీ నిర్వహించినట్లు తాసిల్దార్ తెలియజేశారు. ప్రమాద హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో గమనిస్తున్నామంటూ ఆమె తెలియజేశారు



PROCEEDINGS OF THE TAHSILDAR DONAKONDA.
PRESENT :: SMT. B.Ramadevi, M.A.,

Rc.C/97 /2024 Date:- 12-10-2024

Sub:- Cyclone Warning - Prakasam District - Donakonda Mandal - Shri Minister Relation Heavy Rains / Lightning Alerts and Flood Warnings - Appointment of Staff Drafted to work in Control Room - Opening Control Room from 12-10-2024 to 16-10-2024 in Tahsildar Office, Donakonda - Staff Drafted to work in Control Room - Orders Issued.

Read:- Instructions of The District Collector, Ongole, Dt.12-10-2024

* * *

ORDER:- In the read above, the District Collector, Prakasam District, Ongole is informed that there is a possibility of development of Low pressure over central part of South Bay of Bengal and adjoining Sri Lanka coast and Tamil Nadu coast and Rayalaseema region with spread moderate with isolated rainfall between 14th to 16th October,2024 and directed to open control room at Mandal level to monitor the heavy rainfallend situation from time to time.

Sl.No.	Name of the Employee And Designation	Mobile No.	Date & Time
1	P.V.V.R. Sai Krishna,J.A., Donakonda	9550377547	12-10-2024 to 12-10-2024 6.00PM to 8.00PM
2	Sk. Rasi, Sr.Asst. Donakonda	9550377547	12-10-2024 to 12-10-2024 6.00PM to 8.00PM
3	Sk.Khaleesh Basha, C.O. Donakonda	9676107862	13-10-2024 to 13-10-2024 6.00PM to 8.00PM
4	V.Venkata Ramana, J.A.C.A. Donakonda	9491914114	13-10-2024 to 13-10-2024 6.00PM to 8.00PM
5	Sk. Rasi, Sr.Asst. Donakonda	9550377550	13-10-2024 to 13-10-2024 6.00PM to 8.00PM
6	Sk.Khaleesh Basha, C.O. Donakonda	9676107862	14-10-2024 to 14-10-2024 6.00PM to 8.00PM
7	P.V.V.R. Sai Krishna, J.A. Tallurl Rangapuram	8008600021	14-10-2024 to 14-10-2024 6.00PM to 8.00PM
8	Sk. Rasi, Sr.Asst. Donakonda	9866857985	14-10-2024 to 14-10-2024 6.00PM to 8.00PM
9	Sk.Khaleesh Basha, C.O. Donakonda	9491417854	15-10-2024 to 15-10-2024 6.00PM to 8.00PM
10	V.Venkata Ramana, J.A.C.A. Donakonda	9491914114	15-10-2024 to 15-10-2024 6.00PM to 8.00PM
11	Sk. Rasi, Sr.Asst. Donakonda	9866857985	15-10-2024 to 15-10-2024 6.00PM to 8.00PM
12	P.V.V.R. Sai Krishna,J.A., Tallurl Rangapuram	9550377547	16-10-2024 to 16-10-2024 6.00PM to 8.00PM
13	Sk.Khaleesh Basha, C.O. Donakonda	9676107862	16-10-2024 to 16-10-2024 6.00PM to 8.00PM
14	V.Venkata Ramana, J.A.C.A. Donakonda	9491417862	16-10-2024 to 16-10-2024 6.00PM to 8.00PM
15	Sk. Rasi, Sr.Asst. Donakonda	9550377547	17-10-2024 to 17-10-2024 6.00PM to 8.00PM
16	P.V.V.R. Sai Krishna, J.A., Tallurl Rangapuram	8008600021	17-10-2024 to 17-10-2024 6.00PM to 8.00PM
17	Sk. Rasi, Sr.Asst. Donakonda	9866857985	18-10-2024 to 18-10-2024 6.00PM to 8.00PM
18	Sk.Khaleesh Basha, C.O. Donakonda	9676107862	18-10-2024 to 18-10-2024 6.00PM to 8.00PM

The above staff members are instructed to work at Control Room in Tahsildar Office, Donakonda and receive phone calls through and communicate the same to the higher authorities immediately for taking further follow up action in the matter. They shall obtain the rainfall data, damages if any caused to properties, human life etc.,

Any slackness in this regard will be viewed seriously.

Tahsildar
Donakonda Mandal

To
All the concerned
Copy submitted to the Revenue Divisional Officer, Kandukur
Copy submitted to the Collector & District magistrate: Prakasam District, Ongole

మద్యం షాపులు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక

జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 14. రాష్ట్ర ప్రభుత్వం, సోమవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపులను లాటరీ పద్ధతుల ద్వారా ఎంపిక నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాచర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది మద్యం షాపులకు, నరసరావుపేట జిల్లా హెడ్ క్వార్టర్లు ఎక్సైజ్ జిల్లా అధికారి మణికంఠ ఆధ్వర్యంలో, లాటరీ పద్ధతిలో ఎంపికలు కొనసాగాయి. మాచర్ల పురపాలక సంఘం పరిధిలో మూడు మద్యం షాపుల ఎంపిక అయ్యాయి. మాచర్ల మున్సిపాలిటీ మద్యం షాపులు డ్రాలో గెలుచుకున్న వారి వివరాలు.గెజిట్ నెంబర్ 24 లో 9 మంది దరఖాస్తు చేసుకోగాటోకెన్ నెంబర్ 3:- అనిల్ కుమార్ కైవసం చేసుకున్నారు.గెజిట్ నెంబర్ 25 లో 11 మంది దరఖాస్తు చేసుకున్నారు.టోకెన్ నెంబర్ 8:- జానీ బాబు కు దక్కింది.గెజిట్ నెంబర్ 26 లో 10 మంది దరఖాస్తు చేసుకోగాటోకెన్ నెంబర్ 9:- నందా అవకాశం వచ్చింది. అదేవిధంగా మాచర్ల రూరల్ , దుర్గి మండలం, మరియు వెల్దుర్తి మండలంలో లాటరీ నిర్వహించగాగెజిట్ నెంబర్ 96కి 11మంది దరఖాస్తు చేసుకున్నారు. మాచర్ల మండలం టోకెన్ నెంబర్ 4:- జి.రాజా ప్రసాద్ కు దక్కింది ..గెజిట్ నెంబర్ 97 కి 10మంది దరఖాస్తు చేసుకున్నారు. మాచర్ల మండలం.టోకెన్ నెంబర్ 2:- వెన్నా శ్రీనివాసరెడ్డి కైవసం చేసుకున్నారు...వెల్దుర్తి మండలం మద్యం షాపులో లాటరీ ప్రక్రియలో గెజిట్ నెంబర్ 98కి 11మంది దరఖాస్తు చేసుకున్నారు. వెల్దుర్తి మండలం టోకెన్ నెంబర్ 6:- ఆర్.ఆంజనేయులు, కు అవకాశం వచ్చింది. గెజిట్ నెంబర్ 99కి 11మంది దరఖాస్తు చేసుకున్నారు. వెల్దుర్తి మండలం.టోకెన్ నెంబర్ 10:- ఎమ్.రామకృష్ణ.కి మరో అవకాశం కలిగింది.గెజిట్ నెంబర్ 100కి 8మంది దరఖాస్తు చేస్తున్నారు. వెల్దుర్తి మండలం టోకెన్ నెంబర్ 5:-రామంజి రెడ్డి సొంతం చేసుకున్నారు.దుర్గి మండలం లో షాపులు దక్కించుకున్న వారిలో,గెజిట్ నెంబర్ 101కి 22 మంది దరఖాస్తు చేసుకున్నారు. దుర్గి మండలం టోకెన్ నెంబర్ 17:- నాగార్జున ఆకాశం వచ్చింది..గెజిట్ నెంబర్ 102కి 20 మంది దరఖాస్తు చేసుకున్నారు. దుర్గి మండలం.టోకెన్ నెంబర్ 8:- వెన్నా శ్రీనివాసరెడ్డి. సొంతం చేసుకున్నారు. ఇలా మాచర్ల ఎక్సేంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో, లాటరీ పద్ధతులు ద్వారా వీరికి మద్యం అమ్ముకునే అవకాశం వరించింది. మాచర్ల పురపాలక సంఘం పరిధిలో 65 లక్షలు డిపాజిట్ చేయాల్సిన అవసరం ఉంది, మాచర్ల రూరల్ పరిధిలో వైన్ షాపులు దక్కించుకున్న వారు 60 లక్షలు డిపాజిట్ చేసి మద్యం షాపులు కొనసాగించే అవకాశం

ఉందని అధికారులు వెల్లడించారు. 15 తారీకు మద్యం షాపులు కైవాసం చేసుకున్న వారు ప్రభుత్వానికి డిపాజిట్ చేయాల్సిన అవసరం ఉందని అధికారులు వెల్లడించారు. 16వ తారీకు నుండి వారికి మద్యం షాపులు నడుపుకోవడానికి వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.

మాచర్ల స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఐదుగురు జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు.

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల.

డాక్టర్ ఏపీజే అబ్దులకలాం 94వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సేవాశ్రమంలో భరతమాత ముద్దుబిడ్డలైన ఐదుగురి జాతీయ నాయకుల విగ్రహాలు ఆదివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ రామకృష్ణ , రోటరీ క్లబ్ మీనాక్షి హాస్పిటల్ చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్య , పోలిశెట్టి పిచ్చయ్య , మీనాక్షి కంటి ఆస్పటల్ డైరెక్టర్ మరియు రోటరీ క్లబ్ సీనియర్ లక్ష్మీనారాయణ , పల్నాడు వికాస్ ప్రతిభ కాలేజీ చైర్మన్ షేక్ నాగూర్ వలి, స్టేట్ బ్యాంకు ఎంప్లాయ్ శర్మ హాజరై ముందుగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి మెట్టు గోవింద రెడ్డితో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డలైన జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయటం సేవాశ్రమం లోని పిల్లలకు, వృద్ధులకు ఆదర్శంగా ఉంటుందని అంతేకాకుండా భావితరాల వారికి ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మెట్టు గోవింద రెడ్డి మాచర్ల మరియు పరి సరాల గ్రామ ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. అంతేకాకుండా ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టినందుకు అభినందించారు. ఈ సందర్భంగా దాతలు డిప్యూటీ రామకృష్ణ , జడ్పీ హైస్కూల్ కొప్పునూరు హెడ్మాస్టర్ ఐవి నాగమణి దంపతులు, పోలిశెట్టి పిచ్చయ్య, ముత్యాల పాపి రెడ్డి , ,జక్కిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లెలమూడి రామకోటమ్మ వారి కుమారులు, కూతురు, మనవరాలు, మెట్టు రఘురాం రెడ్డి ,మెట్టు శివారెడ్డి లను కొనియాడారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం గారు భారతదేశానికి



చేసిన సేవలను కొనియాడారు. సైంటిస్ట్ గా, మిస్సైల్ మెన్ గా, రాష్ట్రపతిగా చేసిన నిరాడంబర సేవలు, త్యాగాలు ఎన్నటికీ మరువలేని వని భావితరాల వారు ఆ మహానుభావుడు న్నూర్తిగా తీసుకొని పరిపాలన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కజ్జం సైదయ్య , టీచర్ గంధ్రకోట ప్రసాద్ , సుబ్బారావు, రామాంజి ,టీచర్ నాగ సురేష్ , కొమర కాశీ , సుశీల మేడం సంగీత, ఉపాధ్యాయులు లాల్ సాహెబ్ , ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన గడికోట శ్రీకాంత్ రెడ్డి

సంబేపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబరు,14 సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామం కుమ్మరపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి యువనాయకుడు హరీష్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శనివారం జరిగింది. సోమవారం ఉదయం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి కుమ్మరపల్లె కు మాజీ డిసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి లతో కలసి హరీష్ రెడ్డి నూతన గృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు నూర్ అహమ్మద్, వాసుదేవ రెడ్డి,శివశంకర్ రెడ్డి,అమరనాధ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, మస్తాన్,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నరిశెట్టి కళ్యాణ మండపం లో జరిగిన ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు పై అవగాహన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల.

ఎంఎల్సీ ఓటు నమోదు పై అవగాహన కార్యక్రమం పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపం లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎవరైనా నవంబర్ 6వ తేదీ లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ నీ అఖండ మెజారిటీతో గెలిపించాలని బ్రహ్మారెడ్డి ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, యాగంటి మల్లిఖార్జునరావు, శివారెడ్డి, పులిహరి, గంధం మల్లయ్య మరియు బూత్ ఇంచార్జ్ లు, బిఎల్వో లు, ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో సొమ్ము కావాలా..? ఆ లోన్‌లతో మీ సమస్య దూరం

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చులు అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది సర్వసాధారణంగా మారింది. ఒక్క మాటలో చెప్పాలంటే అప్పు లేని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదేమో? అనిపిస్తుంది. పెరిగిన వైద్య అవసరాలతో పాటు పిల్లల స్కూల్ ఫీజులు ఇతర అవసరాలకు డబ్బును అప్పు తీసుకోవడం పరిపాటిగా మారింది. అయితే మనలో చాలా మంది ప్రైవేట్ వ్యాపారుల వద్ద సొమ్మును అప్పుగా తీసుకుంటారు. ఆ వ్యాపారి ఇష్టం వచ్చినంత వడ్డీ చెప్పడంతో అసలు, వడ్డీతో సహా తిరిగి చెల్లించాలంటే తల ప్రాణం తోకలోకి వస్తుంది.ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చులు అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది సర్వసాధారణంగా మారింది. ఒక్క మాటలో చెప్పాలంటే అప్పు లేని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదేమో? అనిపిస్తుంది. పెరిగిన వైద్య అవసరాలతో పాటు పిల్లల స్కూల్ ఫీజులు ఇతర అవసరాలకు డబ్బును అప్పు తీసుకోవడం పరిపాటిగా మారింది. అయితే మనలో చాలా మంది ప్రైవేట్ వ్యాపారుల వద్ద సొమ్మును అప్పుగా తీసుకుంటారు. ఆ వ్యాపారి ఇష్టం వచ్చినంత వడ్డీ చెప్పడంతో అసలు, వడ్డీతో సహా తిరిగి చెల్లించాలంటే తల ప్రాణం తోకలోకి వస్తుంది. అయితే అధిక వడ్డీతో బాధ పడకుండా చాలా బ్యాంకులు ఎలాంటి ష్యూరిటీ లేకుండానే వ్యక్తిగత రుణాలను అందిస్తున్నాయి.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జన సముద్రం ప్రతినిధి:ఐ హైదరాబాదులో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అలాగే రోడ్లు భవనాల సినీగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హేరే కార్ శ్రీను ఆలేరు నియోజకవర్గం నాయకులు ఉపేందర్ రెడ్డి కలవడం జరిగింది

విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి సిగ్గుచేటు

జనసముద్రం న్యూస్ (హుజరాబాద్): తక్షణమే పెండింగ్ ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షోభంలో విద్యారంగం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ విద్యారంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సిగ్గుచేటని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు విసిగి పోయిన విద్యాసంస్థలు బంద్ బాట చేపట్టడం చూస్తుంటే ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అసలు విద్యారంగం పట్ల విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉందా అని అన్నారు తక్షణమే భేషరతుగా ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేసి యాజమాన్యాలను ఆదుకోవాలని గాడి తప్పిన విద్యా వ్యవస్థను వృద్ధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న వ్యతిరేక స్వభావం స్పష్టంగా కనిపిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారంలో లేనప్పుడు ఒకలా అధికారం వచ్చాక మరోలా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఉందని తక్షణమే తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని హెచ్చరించారు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా స్కూటీలు ల్యాప్ టాప్ లు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ కనీసం చదువుకోవడానికి చదువు చెప్తున్న కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులను అప్పులు తీసుకువచ్చి ఇబ్బందులకు గురవుతున్న ప్రైవేటు జూనియర్ డిగ్రీ కాలేజ్ యాజమాన్యాలను బతికించాలని డిమాండ్ చేశారు

పద్మశ్రీ మొగులయ్యకు అండగా రాచకొండ కమిషనర్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 14:

పద్మశ్రీ కిన్నెర మొగులయ్య కి ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గోడలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేయడంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ని ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మొగులయ్య కలిసి సమస్య వివరాలను తెలియజేసారు. భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని అతనికి సిపి హామీ ఇచ్చారు. ఆనంతరం కమీషనర్ మొగులయ్యని పూర్వకంగా సత్కరించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దర్శనం మొగులయ్య కి తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, భాగ్ హయత్ నగర్ సర్వే నెం.159 లో 600 గజాల భూమిని మంజూరు చేయడం జరిగింది. మొగులయ్య సదరు ప్లాట్ కు చుట్టూ ఫ్రీ కాస్ట్ గోడ నిర్మించుకున్నారు. 11.10.2024 తేదీన ఉదయం 08:00 గంటల సమయంలో మొగులయ్య తన ప్లాట్ వద్దకు వెళ్లి చూసేసరికి ఉత్తరం వైపు ఉన్న ఫ్రీ కాస్ట్ గోడను గుర్తుతెలియని వ్యక్తులు కూలగొట్టడం జరిగిందని మొగులయ్య 11.10.2024 తేదీ నాడు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విషయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపియస్ ని మొగులయ్య ఈరోజు ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. తను మరల ఫ్రీ కాస్ట్ గోడ పునర్ నిర్మించుకొనుటకు తగిన తోడ్పాటు గురించి మొగులయ్య నుండి వివరాలు సిపి స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

పూలే విగ్రహాన్ని ధ్వసం చేయడం పై నిరసన.

జన సముద్రం న్యూస్ (హుజురాబాద్):వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వసం చేయడంపై నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సందెల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను కూల్చడం,ధ్వసం చేయడం వల్ల మహాత్ముల చరిత్రను చెరిపి వేయలేరని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల చైతన్యం కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు. మహాత్ముల విగ్రహాలను కూల్చి వేస్తున్న, ధ్వసం చేస్తున్న సంఘవిద్రోహ శక్తులపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్,పసుల స్వామి, మాడుగుల ఓదెలు,ములుగు రవి, ఏ నూరి అశోక్ ,తాళ్లపల్లి అమరేందర్, కోడూరి సమ్మయ్య, చల్లూరి రాజు, సిరికొండ సమ్మయ్య, గిరవేణి శ్రీకాంత్, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుంది యూప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుంది విద్యార్థులకు ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలతో చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుంది విద్యార్థులకు ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలతో విద్యార్థులు పొందినట్లయితే ప్రపంచంతో పోటీపడే విజ్ఞానం అందరికీ ఉందని గొప్ప స్థాయిలో రాణించే అవకాశం ఉంది కావున అలాంటి వారు చదువుకుంటే వారి గ్రామాల్లో ప్రజా సేవలు చేస్తే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెంది మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని విద్యార్థులకు విలువైన సలహాలు సూచనలతో పాటు వారి భవిష్యత్తుకు సంబంధించి ప్రత్యేక నైపుణ్య శిక్షణ లను మరియు విద్యా కార్యక్రమాలను చేపట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తానని ఫౌండర్ సీఈఓ యూప్ టీవీ పాడి ఉదయ్ నందన్ రెడ్డి అన్నారు.

పరీక్షకు అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తారని - మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 14:

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ - 1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తారని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 27 వరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు గాను సంబంధిత అధికారులు సమన్వయంతో పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులను అనుమతిస్తారని స్పష్టం చేసారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంలో తన భూమి పోతుందని వాసర్ వాలు తండాలో స్తంభం ఎక్కి హల్ చల్ చేసిన యువకుడు

కంగ్టి జనసంద్రం న్యూస్ అక్టోబర్ 13 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్,మండల పరిధిలోని వాసర్ ప్రాంతంలోని వాలు తండా వద్ద తెలంగాణ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయడం జరిగింది. ఈ నిర్మణనీకి 25 ఏకరాల భూమి కేటాయించడంతో అక్కడ కొంత మంది రైతుల భూములు కూడా పోతున్నాయని తెలిసి రాజు అనే యువకుడు స్తంభం ఎక్కి హల్ చల్ చేశాడు దీనితో అ యువకుడిని చూసిన కొందరు తండా వాసులు నచ్చ చెప్పడంతో యువకుడు కిందికి దిగాడు ఇట్టి విషయం నాయకులు అధికారులు మాగొస విని మాకున్యాయం చేయాలని మాభుములు పోతే ఎలా బ్రతకాలనీ ప్రశ్నిస్తున్నారు మాకు న్యాయం చేసి మాకు ఆదుకోవాలని యువకుడు తండా వాసులు వేడుకుంటున్నారు.తండా వాసులకు 1971 లో ఇందిరాగాంధీ గవర్నమెంట్ లంబాడి గిరిజనులకు (బీపీల్)ఫ్యామిలీలకు అసైన్మెంట్ భూమి ప్రతీ కుటుంబానికి పంచడం జరిగింది. ప్రతీ కుటుంబానికి పట్టా పాస్ బుక్ లు కూడా ఉన్నాయని తెలిపారు.

ఇందిరమ్మ కమిటీలపై అపోకలు నమ్మకండి.

జన సముద్రం (డోర్నకల్ డివిజన్) తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ పాలించింది బి ఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క సామాన్య మానవుడికి ఉండడానికి ఇల్లు ఇవ్వలేకపోయింది. కనుక ఇది దృష్టిలో ఉంచుకొని 2023లో డిసెంబర్లో వచ్చినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారు. డిసెంబర్లో జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఖర్గే సాధ్యంలో మరియు రేవంత్ రెడ్డి గారు ఆధ్వర్యంలో అత్యధికంగా సీట్లు సంపాదించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నా. అలాగే సోనియమ్మ గారి మరియు రాహుల్ గాంధీ గారి ఆదేశాలనుసారం ఆర్ గ్యారంటీలు కార్యక్రమం ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనం ఏర్పాటు చేసుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతఒక్కొక్క హామీలను నెరవేర్చుకుంటూ పోతుంది. పేదవాడి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం. పేదవాడికి ఇల్లు కట్టుకోవాలని కోరికను నెరవేర్చడానికి ఒక పథకం తెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఇందిరమ్మ పథకం ,ఇందిరమ్మ పథకం కాంగ్రెస్ హయాంలో చాలా నిరుపేదలకి ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సందర్భంగా మళ్లీ ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని పేదవాడి కోరికను నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అలాగే డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ ప్రతి పేదవాడికి ఇల్లు లేని వాడికి ఇల్లు కట్టిస్తామని ఎలక్షన్ ముందు హామీ ఇచ్చి త్వరలో హామీను నిలబెట్టుకొని ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం , పేదవాడికి ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరూపిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇది ప్రజలందరికీ తెలిసిన విషయమేమంటే డోర్నకల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీలో కానీ మండలాల్లో కానీ గ్రామపంచాయతీలో గాని ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు ఇవ్వాలని కోరిక , జిఓ కి ఒక కమిటీ వేసింది ,ఈ కమిటీలో సభ్యులు అందరూ సమానమే ఏ ఒక్కరు దీన్ని సోషల్ మీడియాలో గాని మరియు ఫేస్బుక్ ట్విట్టర్లో వాట్సాప్ లలో దీనిమీద అనిచిత వ్యాఖ్యలు చేయకూడదు, పేదవాడి సంక్షేమం కోసమే ఇల్లు ఇవ్వాలని కోరిక తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇలాంటి సంక్షేమ పథకం తీసుకొస్తే కొంతమంది బిఆర్ఎస్ నాయకులతో సోషల్ మీడియాలో రెచ్చగొట్టు ప్రచారం చేస్తున్నారు .కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లారా మీరు ఎవరి మైండ్లో పడకండి అందరికీ అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందేలా డాక్టర్ రామచంద్రనాయక్ డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నంతవరకు అందరికీ అందే విధాల చొరవ తీసుకుంటానని అలాగే ఎవరు మున్సిపాలిటీలలో మండలాలలో గ్రామాలలో గొడవలు పెట్టుకోకుండా ఇందిరమ్మ కమిటీకి సపోర్టుగా నిలిచి ప్రజలే మనకు ప్రభుత్వం అని గర్వించేలా మళ్లీ పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చేలా అందరు సహకరించాలని కోరుతూ మీ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ చేతులు జోడిసి నమస్కారం చేస్తున్నాను ప్రజలారా కార్యకర్తలారా.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (33) ఫిర్యాదులు అందాయన్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 14:

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (33) ఫిర్యాదులు అందాయన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఆరోగ్య కేంద్రాల పై కేంద్ర బృందం పర్యటన

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనసముద్రం న్యూస్ 14 అక్టోబర్:

కేంద్ర ప్రభుత్వానికి చెందిన పర్యవేక్షక బృందం ఈ రోజు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% కుషాయిగూడను సందర్శించింది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కింద ముఖ్యమైన ఆరోగ్య సూచికలను సమీక్షించడానికి ఈ పరిశీలన జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి కేంద్ర బృందానికి తో సమీక్షలో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో ప్రధానంగా వ్యాక్సిన్ లాజిస్టిక్స్, పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల ప్రక్రియ, ఏఈఎఫ్ఐ అనాఫైలాక్సిస్ కిట్ల వంటి కీలక వనరుల లభ్యతపై దృష్టి సారించారు. పర్యవేక్షక బృందం పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల నిర్వహణను సమీక్షించింది, టీకాలు తక్షణం అందుతున్నాయా మరియు హెచ్ ఎం ఐ ఎస్ మరియు యు వ్యవస్థలలో సరిగ్గా నమోదు అవుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. తల్లులతో చర్చలు జరిపి, ఎం సి పి కార్డుల ద్వారా టీకా ప్రగతిని ట్రాక్ చేయడం ఎలా జరుగుతోంది అన్నదానిపై పరిశీలన జరిగింది. పుట్టిన వెంటనే టీకాలు ఎందుకు ఇవ్వలేకపోయారు అనే కారణాలను కూడా విశ్లేషించారు. ఈ పరిశీలనలో ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు డా సత్యవతి, డా శోభ మరియు జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా సరస్వతి పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు - మన బడి, అంగన్వాడీ కేంద్రాల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

మహబూబాబాద్ జిల్లా జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు – మన బడి, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్, సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గుర్తించబడి కొనసాగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు, (438) అమ్మ ఆదర్శ పాఠశాలల, త్రాగు నీరు, సరఫరా, టాయిలెట్స్ , విద్యుత్ సరఫరా, మైనర్ రిపేర్స్ , బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, పనులు, (315) మన ఊరు – మన బడి, క్రింద కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, పెయింటింగ్స్, గ్రీన్ చాక్ బోర్డు, టేబుల్స్, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర పనులలో పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, టీజీ డబ్ల్యూఐసి, శాఖలను కలెక్టర్ ఆదేశించారు,

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, పనులను పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు హ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించడం కోసం కృషి చేస్తుందని అన్నారు,

ఈ సమావేశంలో (ఇన్చార్జి) డిఈఓ శ్రీరాములు, ఈఈ పంచాయతీరాజ్, విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి, భీమ్లా నాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, వీరభద్రం, ఈఈ టీజీ డబ్ల్యూఐసి, నరేందర్, సిపిఓ సుబ్బారావు, వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లో ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఉదయం డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించారు. మొదట పోలీస్ సిబ్బంది యొక్క గౌరవ వందనం స్వీకరించరు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు, పోలీస్ సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్ (రెసిప్షనిస్ట్)రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు, సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు, ఈ. సిఓపిఎస్ రైటర్ రూమ్ లొ విధులు అడిగి తెలుసుకున్నారు

.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24X7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

చివరిగా ఎస్పీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,సైబర్క్రైమ్ఇన్స్పెక్టర్వెంకటేశ్వర్లు,డోర్నకల్ సీఐరాజేష్,ఎస్.ఐవంశీదర్మరియుసిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ఇండియా గోర్ మళవో భారీ బహిరంగ సభ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

మహబూబాబాద్ పట్టణ పరిధిలో లక్షలాది మందితో నవంబర్ 24,25 న తెలంగాణ సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న.సందర్భంగా,మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కరపత్రా ఆవిష్కరణ గోర్ సేన రాష్ట్ర కోశాధికారి బొడా హరిలాల్ నాయక్, పిలుపు మేరకు బానోతు సురేష్ నాయక్ గోర్ సేన జిల్లా అధ్యక్షుడు ఈ కార్యక్రమ అధ్యక్షతన వహించి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ చేసి వారి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గోర్ బంజారాలు పుట్టుకతోనే నాయక్ లు అని గోర్ జాతి ఐక్యత చటుకోవాల్సిన అవసరం ఎంతో వుందని, గోర్ నాయకుల రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు.అన్ని రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు ఈ సభకు హాజరు అవుతున్నారు,కాబట్టి తెలంగాణలోని యావత్ గోర్ బంజారాలు ఈ సభకు తరలిరావాలని ఎమ్మెల్యే మురళి నాయక్, అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ నవంబర్ 24, 25, తారీఖున జరుగుతున్న, సేవలాల్ మహారాజ్ మహా బోగ్ గోర్ మలావ్ కి ప్రతి ఒక్క ఇంటి నుంచి కొంత బియ్యం శక్తి మేరకు కొంత డబ్బు పప్పు జరుగుతున్న, 20 రాష్ట్రాల గోర్ బంజారా లు మన తెలంగాణకి చుట్టం లాగా వస్తున్నారు. జాగ్రత్తగా ఏలాంటి ఇబ్బంది కలగకుండా చిత్తశుద్ధితో తిరిగి పంపించాల్సిన, అవసరం తెలంగాణ గోర్ ప్రజల మీద ఉంది ప్రతి ఒక్కరూ శక్తి మేరకు ముందుకు రావాలి, ఈ బహిరంగ సభను జయప్రదం, చేయాలని మా పూర్తి మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కావున ఈ మానుకోట జిల్లా నుండి అతి భారీగా గోర్ బంజారా ప్రజలు తరలి సంగారెడ్డి లో జరుగుతున్న, గోర్ సమ్మేళనం జయప్రదం చేసిగోర్ బంజారాల తాకత్ చూపెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్. వార్డు కౌన్సిలర్లు భూక్య శీను నాయక్. హరి నాయక్. గుగులోతు రాంజీ నాయక్. బానోత్ బిక్కు నాయక్. భూక్య సోమ్లా నాయక్. గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్. గోర్ సేన నాయకులు బాణోత్ బాబురావు నాయక్. గూగులోత్ మోతిలాల్ నాయక్ . లావుడియా సాగర్ నాయక్. బోడ వీరన్న నాయక్. లావుడియా హరిలాల్ నాయక్. నవీన్ నాయక్. రాజేష్ నాయక్. సాయి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

విప్లవ మేధావిని కోల్పోయిన భారతదేశం....!

- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్
- లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, పీసీసీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) మెంబర్ గుగులోతు దత్రు నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ సెంటర్ లో ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా కి జోహార్లు అర్పించిన దళిత,గిరిజన,విద్యార్థి,ప్రజా సంఘాలు.

ప్రొఫెసర్ సాయిబాబా అమలాపురంలోని ఒక పల్లెలో చదువుకోవడానికి స్కూల్ కూడా లేని స్థితిలో పుట్టి, మార్క్సిజం ప్రభావానికి లోనై ఆదివాసీ హక్కుల పరిరక్షణ క్రమంలో అంతర్జాతీయ ప్రచారానికి నాందిపలికిన ప్రొఫెసర్ సాయిబాబ... తన బాల్యం నుంచి ఇంతవరకు నడిచిన జీవిత క్రమాన్ని , ఎనిమిదేళ్లకుపైగా రాజ్యనిర్బంధానికి, అండా సెల్ లో కఠిన శిక్షకు గురై ఈ మార్చి నెలలోనే కోర్టు తీర్పుతో విడుదలై తీవ్ర అనారోగ్యంతో అసువులు బాసిన ప్రొఫెసర్ సాయిబాబ నూటికి 95 శాతం వైకల్యంతోనే వ్యవస్థ అక్రమాలపై, వివక్షపై, నిర్బంధాలపై పోరాడి జీవితం చాలించారు.

కులవ్యవస్థ నిర్మూలన జరగకుండా, కమ్యూనిస్టు పార్టీలూ, దళిత బహుజన శక్తులూ కలిసి పోరాడకుండా ఈ దేశంలో విప్లవమే కాదు ఎలాంటి సామాజిక పరివర్తనా జరగదని, వీరందరి సమైక్య పోరాటమే ఈ దేశంలో మౌలిక పరిపర్తనకు దోహదం చేస్తుందన్న ఆశ తనలో బలంగా ఉందని చెబుతున్నారీయన. కమ్యూనిస్టు పార్టీల్లో తొలినుంచి అగ్రవర్ణ నాయకత్వమే ఎందుకు కొనసాగుతోందన్న విమర్శకు, వందలాది సంవత్సరాలుగా ఘోర వివక్షకు బలవుతూ వచ్చిన దళిత ప్రజల చారిత్రక పరిమితి కూడా ఒక కారణమని, ఆ పరిస్థితిలో ఇవాళ మార్పు వస్తోందని, ఇంకా రావాలని,

చివరి ఊపిరి ఉన్నంతవరకు ఉద్యమ గానాన్ని, సాహిత్య అధ్యయనాన్ని వదలని ఈ మాన్య మహనీయుడు సాయి బాబా అని తెలిపారు....

కేవలం సాయి బాబా మెదడు తోనే బయటపడ్డ ఫాసిస్టు రాజ్యం,అలాంటిది సాయి బాబా ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలని అన్నారు....

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్రమహేష్,అడ్వకేట్ఆనంద్,మోహన్,అశోక్,ఎంపీటీసీ మన్నెమ్మ,పోలేపాక వెంకన్న, మంగిలాల్ నాయక్,భాస్కర్,హాళ్యనాయక్,బొమ్మేనాఅశోక్,కిరణ్ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

డిగ్రీ పీజీ కళాశాలల నిరవధిక ఒక్కరోజుబంద్ పిలుపు

తెలంగాణ ప్రభుత్వం ఫీజు పాత బకాయిలు వెంటనే చెల్లించాలి... ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో వెంటనే విడుదల చేయాలని నిరసన..

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

తెలంగాణ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తెలంగాణలోని ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలలు ఈ రోజున తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టీపీడీపీ ఎంఏ)ఆధ్వర్యంలోనిరవధిక బంద్ కు పిలిపించినవి. ఈ సందర్భంగా భువనగిరి బంజారాహిల్స్ లోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమములో తెలంగాణ హ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి నుండి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్బకాయిలుప్రభుత్వంచెల్లించకపోవడంతో ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపుగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఈరోజున రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉన్నది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు ,యాజమాన్యాలు కీలక భూమిక పోషించాయి. తెలంగాణ తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం చాలా దారుణమైన పరిస్థితి. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి.

అంతవరకు మా డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ విరమించేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ , జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి , ప్రగతి డిగ్రీ కళాశాల, వలిగొండ వైస్ ప్రిన్సిపల్ ధనుంజయ్, గిరిబాబు, సరస్వతి డిగ్రీ కళాశాల రాజపేట కరస్పాండెంట్ సురేందర్ మరియు ఈ కార్యక్రమమునకు మద్దతు తెలిపిన ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సింగన బోయిన మల్లేశం, ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ సెక్రటరీ మధిర మల్లేశం తోపాటు కొలను శ్రవణ్ రెడ్డి, బర్ల బిక్షం, వెంకటేష్, రామకృష్ణ, వీరయ్య మొదలగువారు పాల్గొన్నారు.

ఈదుల పూసపెల్లిలోస్థలాన్ని కేటాయించారు స్మశాన వాటిక కట్టడాన్ని మర్చిపోయారు.

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు సమ్మెట రాజమౌళి గౌని వెంకన్న.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

మహబూబాబాద్ టౌన్ ఈదుల పూసపల్లి మున్సిపల్ఒకటో వార్డు కౌన్సిలర్ వెన్నంలక్ష్మారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ వెన్నెములక్ష్మారెడ్డిస్పందిస్తూ తాత్కాలికమైన పనులను మట్టి పోయించడం గాని స్థలాన్ని శుభ్రపరచడం గాని ఈ రెండు రోజులలో పని చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సమ్మెట రాజమౌళి గౌని వెంకన్న మాట్లాడుతూ ఈదుల పూసపల్లి పెద్ద గ్రామము పెద్ద వార్డు అయినా స్మశాన వాటిక లేకపోవడం రెవెన్యూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నీ దర్శనము అన్నారు. చనిపోయిన వారిని దహనం చేయాలంటే ఈదుల పూస పెళ్లి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే ఎంపీ గార్లు రెవిన్యూ మున్సిపల్ అధికారులుజోక్యం చేసుకొని వెంటనేఈ ముఖ్యమైన సమస్యను

పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈలోపు తాత్కాలికంగా స్మశాన వాటిక స్థలంలో చెట్లు గడ్డిని తొలగించి శుభ్రపరచాలని కోరారు. అదేవిధంగా స్మశాన వాటికస్థలం దగ్గర రోడ్డు ఎత్తు ఉండడం వలన శవాన్ని తీసుకొని క్రిందికి దిగాలంటే శవం పడిపోతుందా అనే విధంగా భయంకరంగా ఇబ్బందిగా ఉన్నదని అన్నారు. వెంటనే ఆ స్థలంలో రోడ్డు ఎత్తు మట్టిని పోయాలని కోరారు అదేవిధంగా రాళ్లవాగులో మహబూబాబాద్ పట్టణం నుండి వ్యర్థ పదార్థాలను తీసుకొచ్చి పోస్తున్నారని వెంటనే అక్కడ పోయకుండా అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనివిడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ. బోయిని లక్ష్మణ్. తమ్మల్ల విజయ్. పుట్ట సర్వేశ్వర్. పల్ల ప్రభాకర్ రెడ్డి. బోయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి అంగరంగ వైభవంగా జరిగిన స్వర్ణ గిరీష్యుడి నిత్య కళ్యాణం..ఘనంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం..

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 14

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయణం, శరత్ ఋతువు,ఆశ్వయుజమాసం,శక్లపక్షము,ఏకాదశి,సోమవారముఅక్టోబర్14వ తేదీన.చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో లో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు.

సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.

5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధననిమిత్తంఅర్చకస్వాములువేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలనుస్తుతిస్తూసహస్రనామార్చననిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు శ్రీసుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వర్ణగిరి నిత్య నూతన వధూవరులైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారినిపట్టుపీతాంబరాలనుదరింపజేసి,మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంనందుశ్రీస్వామివారినిత్యకళ్యాణమహోత్సవాన్ని అర్చకస్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించి ఆనంద పరవశులైనారు.

ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ విధుల లో ఊరేగిస్తూ వేదమంత్రోచ్ఛారణల తో, భక్తుల గోవింద నామస్మరణలతో స్వర్ణ గిరీష్యునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్నదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికిమంగళహారతులుసమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరిశ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

పూలే విగ్రహాన్ని ధ్వసం చేయడం పై నిరసన

జనసముద్రం న్యూస్
(హుజురాబాద్):
వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వసం చేయడంపై నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సందెల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను కూల్చడం,ధ్వసం చేయడం వల్ల మహాత్ముల చరిత్రను చెరిపి వేయలేరని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల చైతన్యం కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు. మహాత్ముల విగ్రహాలను కూల్చి వేస్తున్న, ధ్వసం చేస్తున్న సంఘవిద్రోహ శక్తులపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్,పసుల స్వామి, ములుగు రవి, ఏ నూరి అశోక్ ,తాళ్లపల్లి అమరేందర్, కోడూరి సమ్మయ్య, చల్లూరి రాజు, సిరికొండ సమ్మయ్య, గిరవేణి శ్రీకాంత్, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయండి బిబికలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)హుజురాబాద్.
కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్మార్ట్ సిటీలో భాగంగా జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా చేపట్టిన జంక్షన్ నిర్మాణ పనులను, అంబేద్కర్ స్టేడియంలో నిర్మించిన కాంప్లెక్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.వారు మాట్లాడారు...స్మార్ట్ సిటీ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి చేయించాలన్నారు.నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలి అని ఆదేశించారు.సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.వారి వెంట అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రపుల్ దేశాయ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్,మున్సిపల్ అధికారులు ఉన్నారు.

సేవాలాల్ గుడి నిర్మాణానికి దాతగా ముందుకు వచ్చిన చౌడాపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చాపల కృష్ణయ్య ముదిరాజ

జనసముద్రం న్యూస్ అక్టోబర్14
మక్త వేంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సేవాలాల్ మహరాజ్ మైరమ్మ యాడి గుడి నిర్మాణానికి అక్షరాల 75,000 రూపాయాలు దాతగా చౌడాపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చాపల కృష్ణయ్య ముదిరాజ్ దాతగ ముందుకు రావడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు అట్టి సమావేశాల్లో మాజీ జడ్పీటీసీ కాట్రావత్ రాందాస్ నాయక్ , సొసైటీ డైరెక్టర్ ఆమ్లా నాయక్ , జరుప్లా పులి రాములు , కండక్టర్ చందర్ ,చాపల రాములు , కొర్ర రాము టీచర్ , కేతావత్ లాలు ,కేతావత్ హనుమంతు , కేతావత్ ధారాసింగ్, కొర్ర రాములు, చందర్ సి ఆర్ టి , ఎస్. రాజు, లోకో పైలట్ వినోద్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: ఈటల

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)హుజురాబాద్
సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. ఆయన మాట్లాడుతూ....హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని,దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసాడు.ఇలాంటి వ్యక్తులు,శక్తుల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని లేదంటే జరిగే పరిణామాలకు రేవంత్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

వీరపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా కబడ్డీ టౌర్నమెంట్ విజయవంతం

- క్రీడల ద్వారా శరీర ధృడత్వంతో పాటుగా సంపూర్ణ ఆరోగ్యం సొంతం
- క్రీడలతో సగటు మనిషి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా ఉంటారు.

జనసముద్రం న్యూస్ చౌడాపూర్ మండల ప్రతినిధి అక్టోబర్ 14
చౌడాపూర్ మండల పరిదిలో వీరపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గత రెండు రోజుల నుండి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. కబడి ఫైనల్ మ్యాచ్ లో షేకిల్ బాబా టీం విజేతగా పొందారు.రెండవ బహుమతిగా రవీందర్ రెడ్డి,టీం నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు క్రీడాకారులు పలువురు మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా,యువతకు ఉపయోగపడే క్రీడలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు.క్రీడాకారులు తమ నైపుణ్యతను చాటుకునే విధంగా క్రీడలపై దృష్టి పెట్టాలని పలువురు తెలిపారు.అలాగే క్రీడల ద్వారా శరీర ధృడత్వంతో పాటుగా సంపూర్ణ ఆరోగ్యం సొంతంచేసుకున్న వారవుతారని వారు సూచించారు.క్రీడలతో సగటు మనిషి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రీడ అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన విషయమని,ఎందుకంటే ఆటలు ఆడడం వలన శారీరకంగానూ మానసికంగానూ ఎదుగుదలకు అవకాశం ఉంటుందన్నారు.మొదటి బహుమతి దాతగా ముజీబ్, రెండవ బహుమతి దాతలుగా గ్రామ పెద్దలు ముందుకు రావడం జరిగింది.గెలుపు పొందిన వారిని బహుమతులు అందించారు ముందుకు వచ్చిన దాతలకు,పత్రికా మిత్రుడు,ఆర్గనైజర్లకు ,ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్గనైజర్ గా ఆర్.శ్రీనివాస్, కే.రవీందర్ రెడ్డి, ఉమర్ అలీ, సూర్య ప్రకాష్ రెడ్డి,ఎండీ.నిరంజన్, ఎండి.ఏజాస్,ఉన్నారు ఈ కార్యక్రమంలో ముజీబ్,అనంత రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జి.కృష్ణ రెడ్డి, సంతాపురం చంద్రకాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి జుబేదాబేగం,ఆర్.సత్తయ్య దేవునిపల్లి రాజు, సత్యం,రెబ్బలమౌని పాండురంగయ్య, కృష్ణారెడ్డి శ్రీనివాసులు,పవన్ రెడ్డి, దస్తయ్య, విష్ణువర్ధన్ రెడ్డి,రమేష్, హనుమంత్,రాంరెడ్డి,కృష్ణయ్య,మేస్త్రి రాములు, శ్రీను,నర్సింలు, సిరాజ్ పాషా, రేషన్ డీలర్ సంపత్ రెడ్డి,బిక్షపతి, లింగం,రాహుల్, శ్రీనివాసులు, సందీప్,బాలు కోమటి శ్రీహరి, షేక్ అబుబకర్, కటిక నాగేష్, శివాజీ, నారాయణ, గ్రామ పెద్దలు క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బిబి100రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రజలను నట్టేట మోసం చేసింది..
- బిబిప్రజాపాలన దరఖాస్తులెన్ని పరిష్కరించారు..?
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)హుజురాబాద్.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచిన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని,ముఖ్యంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసి, ప్రజల వ్యతిరేకతను మూట గట్టుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు.సోమవారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ ముగింపుకు సమయం దగ్గర పడిందని,వీణవంక మండలంలోని నాయకులు,కార్యకర్తలందరూ మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించి,బిజెపి సభ్యత్వ నమోదులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అన్ని వర్గాల ప్రజల ఓట్లను దండుకోవడానికి 420 హామీలను, రకరకాల డిక్లరేషన్లతో ప్రజలను మభ్య పెట్టే రీతిలో మేనిఫెస్టోను రూపొందించిందన్నారు. అధికారంలోకి వచ్చి 300 ల రోజులు గడిచిన మేనిఫెస్టో లోని అంశాలను నెరవేర్చకుండా దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు.ముఖ్యంగా సీజన్ ముగిసిన రైతు భరోసా సహాయం అందించలేదని,రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తించలేదన్నారు.ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగుల భర్తీ కార్యక్రమం అటకెక్కిందన్నారు.వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లను పెంచలేదని, మహిళలకు ఇస్తామన్న రూ.2500 నేటికీ అందించకుండా అర్హులైన మహిళలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.ఇలా చెప్పుకుంటూ వెళితే కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా చెప్పిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు.హామీలను అమలు కోసం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరించి నెలలు గడిచిపోయిందని,వాటినీ ఎందుకు స్వీకరించిందో..? దరఖాస్తుల పరిస్థితి ఏంటో ...? తెలియని పరిస్థితి ఉందన్నారు.దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజుకో రాజకీయ డ్రామా చేస్తుందన్నారు.ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్కు,టైంపాస్రాజకీయాలకుకాంగ్రెస్అలవాటు పడిపోయిందన్నారు.
కులగణన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ ఓ డ్రామా చేస్తుందని ఆయన విమర్శించారు.మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ చెన్నమధవుని నర్సింహ రాజు మండల ప్రధాన కార్యదర్శి సదానందం నాయకులు గణపతి సారయ్య ఎంపీటీసి మోరే స్వామి బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)హుజురాబాద్.
జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములను సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారుల సమక్షంలో సీలు తీయించి గదిలో ఉన్న ఈవీఎం వీవీ ప్యాట్లను పరిశీలించారు.అనంతరం సీలు వేయించి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం,వీవీ ప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్,ఆర్డిఓ మహేశ్వర్,రాజకీయ పార్టీల నాయకులు మడుపు మోహన్ చారి (కాంగ్రెస్),సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్),నాంపల్లి శ్రీనివాస్ (బీజెపీ),వాసుదేవరెడ్డి సీపీఐ(ఎం), కళ్యాణపు ఆగయ్య (టీడీపీ), సిరిసిల్ల అంజయ్య (బీఎస్పీ) పాల్గొన్నారు.

పరిశుభ్రమైన చేతులు - ఆరోగ్య ప్రదాతలు బిబిపమేలా సత్పతి జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)హుజురాబాద్.
ప్రతినిత్యం,అత్యవసర,అతి ముఖ్య సమయాలలో తప్పనిసరిగాచేతులనుసబ్బుతోశుభ్రంగా కడుక్కోవాలని, తద్వారా చేతుల అపరిశుభ్రత వల్ల వచ్చు అనేక వ్యాధులను దూరం చేసుకోగలుగుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అక్టోబర్ 15 " ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం" సందర్భంగా యూనిసెఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్యానర్ ఆవిష్కరిస్తూ,,, ప్రజలందరికీ, ప్రత్యేకంగా పారిశుధ్య పనులలో నిమగ్నమయ్యే కార్మికులకు, "చేతుల పరిశుభ్రత "విషయాన్ని చేరవేయాలని యూనిసెఫ్ ఈ దిశగా తమ వంతు ప్రయత్నం చేస్తుందని ఉద్ఘాటించారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో, పాఠశాలల్లో మహిళా సంఘాల సమావేశాల్లో" చేతుల శుభ్రత - ఆరోగ్య భద్రత" అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్,సహాయ కలెక్టర్ (శిక్షణ)అజయ్యదవ్, అధికారులు డి.ఆర్.డి.ఓ శ్రీధర్,సీఈవో శ్రీనివాస్,డిపిఓ రవీందర్,మున్సిపల్ కమిషనర్ చహత్ బాజ్పాయ్,డీఈవోజనార్దన్రావు,యూని సెఫ్ రాష్ట్ర ప్రతినిధి కాశీనాథ్,జిల్లా సమన్వయ కర్త కిషన్ స్వామి,ఎస్బిఎంరమేష్,వేణు,కళ్యాణి,రవీందర్తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలోపి హై స్కూల్ కు అల్మారి బహుకరణ

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14):
వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక భాగాయత్ హై స్కూల్ నందు కీర్తిశేషులు జైని మల్లయ్య గుప్తా స్వాతంత్ర సమరయోధులు గారి జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు జైని మధుసూదన్ అల్మర బహుకరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు జీడిగాం లక్ష్మయ్య సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్ ట్రెజరర్ సోమ బనారస్ రీజియన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, మరియు జైని మల్లయ్య గారి కుటుంబ సభ్యులు జైని రవీందర్ జైని మధుసూదన్ హై స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ రెడ్డి గారు క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పోకల సోమన్న ,తాటిపల్లి రవీందర్ ,పద్మాల ప్రభాకర్ ,ఆర్ ఈ ఎస్ బల్లి సోమశేఖర్ రిటైర్డ్ ఎమ్మార్వో మోహన్ రెడ్డి సార్, లైబ్రేరియన్ శ్రీ ముత్తిరెడ్డి సార్ సభ్యులు ఎడవల్లి వినయ్ కుమార్ మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేసినారు కావున వారందరికీ మా క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం ను కలిసి మెమోరండం అందజేసిన టీ.ఆర్.ఆర్.ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రవీందర్ బిబిబిరజకుల ఎస్సీ రిజర్వేషన్ను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరిన సి.అశోక్.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)హుజురాబాద్.
వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తన నివాసంలో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సి.రవీందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి. అశోక్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు.ఈ సందర్భంగా రజక కులస్తుల 77 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమైన ఎస్సీ రిజర్వేషన్ అంశాన్ని గతంలో 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదే విధంగా రానున్న అసెంబ్లీ సమావేశంలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని తీర్మానం చేసి కేంద్రాన్ని పంపాలని జిల్లా అధ్యక్షులు ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.
ముఖ్యమంత్రి కి మెమోరండంతో పాటు గతంలో అసెంబ్లీలో మాట్లాడిన వీడియోని చూపించారు.

36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో అంబోజు అనిల్ కుమార్ కు సిల్వర్ మెడల్....

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 14)
మలేషియా లోని కౌలానాపూర్ ఎం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగిన 36 వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో ఇండియా టీం తరపున పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్ కుమార్ 4ఐ 400 మీటర్ల రిలే పరుగులులో వెండి పతకం సాధించారు . ఈ సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ సెక్రెటరీ రాంగోపాల్ శర్మ లు ఆంబోజు అనిల్ కుమార్ ను అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆంబోజును పలువురుక్రీడాకారులుక్రీడాభిమానులు అభినందించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram